"సినిమాకి తీసుకెళ్ళకపోతే పోనీ గానీ, ఎట్లీస్ట్ కాఫీ అయినా ఇప్పించవయ్యా, సుబ్బారావ్!"

"లేదు, మూర్తీ! దానిక్కూడా పరిస్థితులు కలిసి రావడం లేదు. ఇంట్లో పొద్దున్న వదినగారికి చేసిన భోజనం తప్పించి, మళ్ళీ వచ్చి మంచినీళ్ళు పుచ్చుకుంటే ఒట్టు! దరిద్రం. రోజు లిలా గడుస్తున్నాయి."

"జోక్ చేస్తున్నావా, గురూ?"

"జోకేమిటయ్యా! నిజం. పచ్చి నిజం! అంతా అనుకుంటారు, భ్రమ పడుతుంటారు అన్ని హంగులతో కనపడే ఫోటోస్టూడియోని చూడగానే దాని ఓనరు ఓ పెద్ద స్థితిమంతుడనుకుని. కానీ, నిజ మెవడికి తెలుసు?"

"అవున్లే, గురూ! నీ కష్టాలు, అదే నీ లాంటి వాళ్ళ కష్టాలు నాకు తెలియనివా? పోనీలే, ఏదైనా బేరం తగులుతుందేమో చూద్దాం! లెటజ్ ట్రై అవర్ బెస్ట్!"

"ఓ, ఎస్! అలా అన్నావు ఇంకా బాగుంది. బేరం వస్తే కాఫీయే కాదు, సినిమాక్కూడా రెడీయే! ఎటొచ్చీ వారం రోజులనుంచీ కనీసం లైటైనా వెలగంది ఈ వేళ వెలుగుతుందా అంటే వా క్కొంచెం అపనమ్మకంగా ఉన్నది మాత్రం అబద్ధం కాదు!"

"అందుకే అన్నాగదటయ్యా, లెటజ్ ట్రై అవర్ బెస్ట్ అని?"

"సరేలే!"

• • •

"నేను మీకు జ్ఞాపకం ఉండే ఉంటాను. . ."

"జ్ఞాపకం లేకపోవడమేమిటి? రంగారెడ్డిగూడెం రాజుగారు కదూ?"

"భలేవారండీ మీరు! ఊరి పేరు సహా జ్ఞాపకం ఉంచుకున్నారు!"

"రంగారెడ్డిగూడెంలో మీ పెళ్ళి ఎంత ఘనంగా జరిగిందో కళ్ళారా చూసి కూడా మరిచిపోగలనా చెప్పండి? వివిధ భంగిమల్లో మీకు నలభై ఫోటోలదాకా తీశానుకూడా!"

"రక్షించారు. మొత్తానికి గుర్తు పట్టగలిగారు. ఏదో అనుకోని పనులు తగలడం వల్ల ఫోటోలు వెంటనే తీసుకెళ్ళడం పడలేదు. తరవాత పొలం పనుల్లో పడి, రెండు నెలలు అసలు తీరికే కుదర్లేదు. బొమ్మలు రెడీయేనాండి?"

"ప్రూఫులు తీసి ఉంచాను, సార్! ఆఫ్‌కోర్స్, అన్నీ బాగానే వచ్చాయనుకోండి. కాకపోతే మీరు సెలెక్ట్ చేసినవే ఎన్‌లార్జ్ చెయ్యమన్నారని ఇన్నాళ్ళూ ఆగాను."

"థాంక్సండీ! ఓ సారి ప్రూఫులు చూపిస్తారా?"

"ఓ ఎస్! కూర్చోండి. ఇప్పుడే వస్తాను. డార్క్‌రూమ్‌లో ఉన్నాయి ప్రూఫులు!"

సుబ్బారావు డార్క్‌రూమ్‌లోకి వెళ్ళాడు. మూర్తి అతణ్ణి అనుసరించాడు.

"మంచి బేరమే తగిలినట్టుంది కదూ, సుబ్బారావ్?"

"మంచి బేరమే గానీ, పెద్ద కలిసొచ్చే బేరమేమీ కాదు, మూర్తీ! అతి కష్టం మీద ఆ వేళ రెండు వందలు అడ్వాన్సిచ్చాడు. అవి అప్పుడే ఖర్చై పోయాయి! ఇంకో రెండు వందలు బాలన్సుంది. అది బొమ్మలైతే గానీ ఇవ్వడు."

"ప్రూఫులు చూపించేయవోయ్, చాలు!"

"అసలు ప్రూఫులు వెయ్యలేదు, గురూ! ఫిలిం డెవలప్ చేసి అలా ఉంచేశాను."

"మరిప్పుడు వాడికేం చెబుతావు?"

"అసిస్టెంట్ తాళాలేసుకుని పోయాడని చెబుతాను. వెతికితే నెగిటివ్‌లు దొరక్కపోవు. అవి చూపించే నాటక మాడాలి!"

"సరే. ఏదో కానీ!"

సుబ్బారావు డార్క్‌రూమ్ లోంచి బయటికి వచ్చేశాడు.

"చూడండి, రాజాగారూ! ప్రూఫులు మా అసిస్టెంట్ బీరువాలో పెట్టి తాళం వేసుకెళ్ళాడు. నెగిటివ్‌లు తీసిస్తాను, చూడండి. దాన్నిబట్టికూడా ఈజీగా చెప్పొచ్చు ఏవి ప్రింట్లు వెయ్యాలో, ఏవి అక్కర్లేదో."

నెగిటివ్‌లు వెతకడం మొదలెట్టి అరగంట శ్రమపడ్డా అవి దొరకలేదు. అట్టపెట్టెలన్నీ లాగి చూస్తున్నాడు, సుబ్బారావు. మధ్య మధ్య అసిస్టెంట్ జనార్దనం మీద విసుక్కుంటున్నాడు, ఎక్కడ పెట్టాడా అని.

రాజులో సహనం సన్నగిల్ల సాగింది. అది గమనించిన సుబ్బారావు అతగాణ్ణి కబుర్లలోకి దింపాడు.

"చూడండి, గురువుగారూ! ఈ మధ్య హోటల్ భారత్‌విలాస్‌లో హత్య జరిగింది తెలుసా?"

"అవును. విన్నాను. పేపర్లో పడింది కదూ?"

"మహా ఘోరం లెండి! పచ్చటి నిలువెత్తు మనిషి నిండా గాయాలే!"

"అలాగాండీ? ఘోరమే!"

"చూస్తారా ఫోటోలు— నేనే తీశానండీ! అబ్బ! బొమ్మలు తీస్తుంటేనే ఒళ్ళు జలదరించి పోయిందంటే నమ్మండి!"

"ఏవీ చూపించండి?"

సుబ్బారావు అడుగు డ్రాయర్లోంచి ఓ కవరు తీసి రాజు చేతిలో పెట్టాడు.

"అబ్బా! చాలా తీశారే!"

"అవును. ఏమనుకున్నారు మర్డర్ కేసంటే? వివిధ భంగిమల్లో పదిహేను ఫోటోల దాకా తియ్యవలసి వచ్చింది. ఈ ఊళ్ళో పోలీసు కేసులన్నిటికీ నేనే వర్క్ చేస్తూంటాన్లెండి!"

"అలాగా, మంచి బేరాలే!"

"ఏం మంచో లెండి! పెద్దగా గిట్టదు. ముందు పెట్టుబడి పెట్టాలి. బిల్లు పాసై వచ్చేసరికి మూడు, నాలుగు నెలలు పడుతుంది. కాకపోతే, ఈ ఊళ్ళో పోలీసు వాళ్ళు కాస్త దయగల వాళ్ళు! మూడు వంతుల డబ్బు ముందే ఇచ్చేస్తారు. తెలిసిన హెడ్కాయన ఉన్నాడు లెండి. బొమ్మలు తియ్యడానికి స్పాట్‌లోకి వెళ్ళి వెళ్ళగానే ఇచ్చేస్తాడు మూడు వంతుల డబ్బు. బిల్లు పాసై నప్పుడు ఆ మొత్తం తను తీసుకుంటాడు. నాలుగో వంతు పోయినా, పెద్ద పోయి నట్టు లెక్క కాదు. ఎంత తక్కువ చూసుకున్నా నెల తిరిగేసరికి మూడు, నాలుగు బేరాలైనా తగులుతుంటాయి లెండి!"

"బాగుండండీ మీ బిజినెస్!" రోల్డ్‌గోల్డ్ ఫ్రేము కళ్ళద్దాలు తీసి జేబులో పెట్టుకుంటూ అన్నాడు రంగారెడ్డిగూడెం రాజు.

"అంతా మీ దయ!" అంటూ సుబ్బారావు ఆఖరు పెట్టెలో అడుగు నున్న నెగిటివ్‌లు అతి కష్టం మీద బయటికి తీశాడు.

రంగారెడ్డిగూడెం రాజు వాటిని దీక్షగా పరికించి చూసి, ఓ ముప్పై సెలెక్ట్ చేసి, "ఇవి బొమ్మలు వేయించండి. మళ్ళీ వచ్చే సోమవారం వస్తాను" అంటూ లేచాడు.

"ఓ హండ్రెడ్ రుపీస్ ఉంటే. . . ఇచ్చి వెళ్ళండి! పేపరూ అవీ కొనాలి కదూ? ఈ వేళల్లా ఇక మీ వర్క్ మీదే కూర్చుంటాను" అన్నాడు సుబ్బారావు రాజు దాటిపోతే మళ్ళీ నెల్లాళ్ళ దాకా రాడేమోనని.

రంగారెడ్డిగూడెం రాజు కాస్త ఇబ్బందిగా చూసి, "సోమవారం ఇచ్చేస్తాన్లెండి" అన్నాడు.

"అబ్బే, మీ రివ్వరని కాదు, ఈ వేళ శనివారం కదూ! ఈ వేళే పేపర్ కొనేస్తే . . . రేపంతా కూర్చుని మీ వర్క్ ఫినిష్ చేసెయ్యొచ్చని. స్లాక్ సీజన్ కదండీ? మేము ఎక్కువ స్టాక్ పెట్టుకోలేదు. అందుకని. . ." అంటూ నసిగాడు సుబ్బారావు.

"సరే. . . తెచ్చి ఇస్తాను. ఇప్పుడు లేవు. మా బావమరిది దగ్గర తీసుకుని ఓ గంటా గంటన్నర తరవాత వస్తాను. మీరు ఉంటారుగా?" అన్నాడు రాజు.

అవకాశం చెయ్యి దాటిపోతుందేమోనని మనసు పీకుతున్నా, సుబ్బారావు ఆ విషయం వ్యక్తం కాకుండా, లేని నవ్వు తెచ్చి పెట్టుకుంటూ, "ఉంటాం, సార్! రాత్రి ఎనిమిదింటిదాకా ఉంటాను. డెలివరీ ఇవ్వవలసిన బొమ్మలు చాలా ఉండిపోయాయి" అన్నాడు.

"అలాగైతే ఇంకేం? నాలుగూ నాలుగున్నర కల్లా వస్తాను. కాస్త ఆలస్యం అయినా తప్పకుండా వస్తాన్లెండి!" అంటూ నిష్క్రమించాడు రాజు.

"ఏమిటి గురూ, తగిల్తే తగిలి అలా దెబ్బ కొట్టేసింది? టెరిలీన్ జేబులోంచి వంద నోటు నీకు కనపడలేదా సుబ్బారావ్! ఉంచుకునే లేవన్నాడు రాజు." అనుమానంగా అన్నాడు మూర్తి.

"వెంటనే ఇచ్చేస్తే రాజుగారి గొప్పేముంది చెప్పు? అయినా, ఈ వందా వారి బావమరిది మీద రుద్దాలని గురువు గారి ప్లాను. అంతకన్నా మరేం లేదు. అయినా వస్తాడ్లే! ఎక్కడికి పోతాడు?" అంటూ నవ్వాడు సుబ్బారావు.

ఏవో పిచ్చాపాటీ కబుర్లు చెప్పుకుంటూ గడిపారు సుబ్బారావూ, మూర్తీ ఓ రెండు గంటలు పైగా. టైము ఐదైంది. అసహనంగా చూశారు మరో గంట. ఆరైంది రాజు జాడ లేదు.

"ఇంతే, గురూ. ఈ పల్లెటూరి పెద్దమనుషుల్ని నమ్మకూడదు. మాట మీద నిలబడరు!" అంటూ నిట్టూర్చాడు సుబ్బారావు.

• • •

"ఏమండీ! ఈ ఫోటోకి మూడు కాపీలు తీసి పెడతారూ? అర్జెంటుగా కావాలండీ!" అన్న తియ్యటి గొంతుక విని సుబ్బారావు తలఎత్తి చూశాడు, చదివే పుస్తకం ఆపుజేసి. అంతదాకా కుర్చీలోనే కూర్చుని కునికిపాట్లు పడుతున్న మూర్తికూడా అటు వైపు చూశాడు అప్రయత్నంగా, రాజు వచ్చాడేమోనని.

ఎదురుగా ఓ పదమూడు, పధ్నాలు గేళ్ళ అమ్మాయి. ముద్దబంతి పువ్వులా ఆకర్షణీయంగా ఉంది. ఎర్రటి ఎరుపూ కాదు, తెల్లటి తెలుపూ కాదు. రెండూ

'మానస'



మిళితమైన పసిడిఛాయల్లో, చక్రాల్లాంటి కళ్ళలోంచి వెలువడే అమాయకమైన చూపులతో, కాస్త బొద్దుగా, మరింత ముద్దుగా ఉందా అమ్మాయి.

సుబ్బారావు లిప్తపాటు అవ్యక్తమైన ఆనందంతో పరికించి చూసి, "ఏం కావాలమ్మా?" అని అడిగాడు.

"ఏం లేదండీ ... ఈ ఫోటోకి మూడు కాపీలు కావాలి!" అంటూ కాగితం మడతల్లోంచి ఓ నెగిటివ్ తీసి సుబ్బారావు కిచ్చింది. నెగిటివ్‌ని వెలుగులో పరీక్షించి, "అలాగేనమ్మా! మూడు రూపాయలౌతుంది" అన్నాడు.

"అయితే, ఎప్పుడిస్తారు? మళ్ళీ నేను మంగళవారం పొద్దున్నే బడిలో ఇచ్చేయాలి. టెన్త్ క్లాస్ పరీక్షలకే ఫోటోలు కావాలట." ఎంతో అమాయకంగా, ఆత్రతగా అడుగుతున్న ఆ అమ్మాయిని చూసి ముచ్చట పడ్డాడు సుబ్బారావు. మూర్తి విస్మయంగా చూస్తున్నాడు.

"అలాగేనమ్మా! సోమవారం బడి నుంచి ఇంటికి వెళ్ళేటప్పుడు ఇలా వచ్చావంటే. . . రెడీగా ఉంటాయి" అన్నాడు సుబ్బారావు.

"తప్పకుండా నాండి?" అంటూ కృతజ్ఞతానందంతో ఆ అమ్మాయి తన కళ్ళలోకి చూసేసరికి ముగ్ధుడై పోయాడు సుబ్బారావు. "కావాలంటే సోమవారం పొద్దున్నకే ఇచ్చేస్తాను. బడికి వెళ్ళేటప్పుడు వచ్చి తీసుకెళ్ళమ్మా!" అన్నాడు.

"చాలా థాంక్సండీ! వెళ్ళొస్తాను" అని ఆ అమ్మాయి వెనక్కి తిరిగేసరికి నవ్వుతూ అడిగాడు సుబ్బారావు.

"డబ్బులు తీసుకురాలేదా, పాపా!"

"లేదండీ! ఈ ఫోటో ఇచ్చి ఎంతో కనుక్కురమ్మంది మా పిన్ని! సోమవారం పొద్దున్నే తీసుకు వస్తాన్లెండి!" అంది నొచ్చుకుంటూ మరింత అమాయకంగా!

అంతసేపూ చక్రాల్లాంటి ఆ అమ్మాయి కళ్ళలో మెదిలే అమాయకతని చూస్తూ ఎంతో ముచ్చట పడుతున్న సుబ్బారావు, డబ్బులు తేలేదని ఆ అమ్మాయి నొచ్చుకోవడం చూసి, 'ఎందు కడిగానా?' అని తను మరింత నొచ్చుకున్నాడు. ఆ విషయం వ్యక్తం కాకుండా నవ్వుతూ, "చెప్పమ్మా నీ పేరు వ్రాసుకుంటాను" అన్నాడు నెగిటివ్ చిన్న సైజు కవర్లో పెడుతూ.

ఎదురుగా ఉన్న మూర్తిని చూసి కాస్త బిడియపడి, "రజని" అంది ఆ అమ్మాయి.

"సరే. . . వెళ్ళిరా, అమ్మా! సోమవారం తొమ్మిదింటికల్లా ఫోటోలు రెడీ!" అన్నాడు సుబ్బారావు.

"థాంక్సండీ. వెళ్ళొస్తాను" అని, రోడ్డు దాకా వెళ్ళిపోయిన రజని గబగబా వెనక్కి తిరిగొచ్చేసింది.


ఏమిటన్నట్టు నవ్వుతూ ప్రశ్నార్థకంగా చూశాడు సుబ్బారావు.

"ఏం లేదండీ. ఆ ఫోటోలో బొట్టు సరిగా పడలేదండీ! మీరు కొంచెం దిద్దుతారు కదూ?"

"ఓ ఎస్! అలాగేనమ్మా! బొట్టు కాటుకా కూడా దిద్దుతాను. సరేనా?" అన్నాడు సుబ్బారావు.

"థాంక్సండీ" అంటూ వెనుదిరిగి


కుటుంబము అంతటికీ 2 ఫోస్ఫోమిన్ టానిక్కుల వలన ఆరోగ్యము కలుగును




ఫోస్ఫోమిన్ ఐరన్
స్త్రీల కోసం ఐరన్ టానిక్
శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అవసరంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అతిక్ర ప్రథమ టానిక్—ఫోస్ఫోమిన్ ఐరన్.



ఫోస్ఫోమిన్ విటమిన్
కుటుంబము అంతటికీ విటమిన్ టానిక్
సంపూర్ణ రుచిగల టానిక్. ఆహారాన్ని హరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్ఫోమిన్ విటమిన్.

ఫోస్ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

